# చెప్పుకోండి చూద్దాం!

- కూర్పు: శ్రీనివాసరావు అయినాపురపు.

1. '**కొలరాడో**'నది ఏ దేశములో ప్రవహిస్తోంది?
2. '**బ్రోకెన్ వింగ్స్**' ని ఎవరు వ్రాసారు?
3. ' **హూవర్ ఆనకట్ట**' ఎక్కడ ఉన్నది?
4. మానవ శరీరములో '**కాలేయము**' యొక్క అవసరము ఏమిటి?
5. ' **జర్మనీ**' దేశ రాజధాని ఏది?
6. '**విశిష్టోష్ణము**' అంటే ఏమిటి?
7. ఒక చదరపు మైలుకు ఎన్ని చదరపు కిలోమీటర్లు?
8. '**ఆర్సెనిక్ (Arsenic)**' యొక్క సంకేతం (symbol) ఏమిటి?
9. '**గోపాలకృష్ణ గోఖలే**' ఏ రంగంలో ప్రముఖుడు?
10. '**లెగూమినస్ (Leguminous)**' అనే పదము ఏ శాస్త్రానికి సంబంధించినది?

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **డిశంబరు15**. మీ సమాధానములు క్రింది చిరునామాకు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఎలక్ట్రానిక్ మైలు (e-mail) ద్వారా గాని పంపవచ్చు.

**Mailing Address:**
**Editor, Sanghamitra, 12176 Vivacite Walk, Apt. B, Saint Louis, MO 63146.**
**e-mail : susri@sanghamitra.org or ainapura@yahoo.com**

## అద్భుతాలు

ఈ మధ్య ఒక సత్సంగములో - నా ధ్యానశిబిరములోని అనుభవాలను పాలుపంచుకోవాలని ప్రయత్నం చేస్తున్నాను. సాధకులు అంతా నేనేమి చెబుతానా అని ఉత్సాహముతో ఎదురుచూస్తున్నారు. వారిలో చాలామంది నేను శిబిరములో చూసిన అద్భుతాలను గురించి, పొందిన అద్భుతమైన అనుభవాలను గురించి వినాలని కుతూహల పడుతున్నారు. వారి అంతర్యాన్ని గుర్తించిన నేను, వారిని "మీరు ఎప్పుడైనా అద్భుతాలను అనుభవించారా?" అని ప్రశ్నించాను. ఇరవై మందిలో ఇద్దరు మాత్రమే చేతులను పైకెత్తి 'చూసామని' చెప్పారు. అందరూ అత్యంతాసక్తితో ఎవరేమి చెప్తారోనని ఎదురుచూడసాగారు.

**అప్పుడు నేను వారితో ఇలా అన్నాను. "మనలో ప్రతి ఒక్కరమూ అద్భుతాలను అనునిత్యమూ చూస్తునే ఉన్నాము. కాని మనము వాటిని అద్భుతాలుగా గుర్తించడం లేదు. మన ప్రమేయము లేకుండానే మన హృదయము, కాలేయము, మూత్రపిండముల వంటి భాగములు వాటి పనిని అవి సక్రమముగా చేసుకుపోతున్నాయి. మనము ఉదయాన్నే మన జ్ఞానేంద్రియములన్ని సక్రమముగా పనిచేస్తూ నిదురలేవడాన్ని మించిన అద్భుతము మరొకటుందా? ఈ వాస్తవాన్ని మనము కాదనగలమా? మరి ఏరకమైన అద్భుతాలకొఱకు మనము ఎదురుచూస్తున్నాము?"**